క్లుప్తంగా

స్వామినాథన్‌కు ఘన నివాళి



డిచ్‌పల్లి: హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు ఇందూరు– డిచ్‌పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీవో) సభ్యులు ఘన నివాళులు అర్పించారు. మండలకేంద్రంలో ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఆదివారం స్వామినాథన్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, ఆయన వ్యవసాయ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. చైర్మన్ నాగయ్య, డైరెక్టర్ పెంటయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, డీఎల్‌డీపీ చైర్మన్ రాజలింగం, నాయకులు మల్లయ్య, సాయినాథ్,గంగాధర్, రాజేశ్వర్, సంతోష్, రవీందర్, శివసాయి పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం



నిజామాబాద్ రూరల్: వర్ని మండలకేంద్రంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఉత్తమ రైతులకు సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా రూరల్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డికి ఉత్తమ రైతు పురస్కారం లభించింది. క్లబ్ ఇంటర్ నేషనల్ అధ్యక్షుడు బాబురావ్ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. క్లబ్ ప్రతినిధులు వీర లక్ష్మీ, సభ్యులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌అర్బన్: ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా జిల్లాకు చెందిన రఘురాం నియమితులయ్యారు. బీహార్ రాష్ట్రంలో ఆదివారం ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మహాసభలు నిర్వహించారు. ఇందులో జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా రఘురాంను జాతీయ నాయకులు నియమించారు. ఈసందర్భంగా జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నిఖత్‌కు కాంస్యం

నిజామాబాద్‌నాగారం: ఆసియా బాక్సింగ్‌లో నిఖత్ సెమిస్‌లో ఓడినా ఒలింపిక్‌కు అర్హత సాధించారు. ఆదివారం థాయిలాండ్‌కు చెందిన క్రీడాకారిణితో నిఖత్ సెమిస్‌లో పోటీ పడింది. నిఖత్ 2–3తేడాతో సెమిస్‌లో ఓడింది. దీంతో కాంస్య పతకం సాధించింది. సెమీస్‌లో ఓడినా ఒలింపిక్‌కు అర్హత సాధించడంపై జిల్లాలోని బాక్సింగ్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రూప్1 పరీక్ష రద్దు



ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగానే గ్రూప్ 1 పరీక్ష రద్దయిందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని తొలగించి, బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నిఖిల్, సిద్ధార్థ, అనిల్, నితిన్, రణవీర్, అభిలాష్ ఉన్నారు.

అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

ఆర్మూర్: మావోయిస్టుల పేరుతో ప్రజాపంథా నాయకుల అక్రమ అరెస్టులను నిలిపి వేయాలని సీపీఐ(ఎంఎల్)ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం డిమాండ్ చేశారు. భద్రాచలం జిల్లాలో ప్రజా పంథా నాయకుడు కొండ చరణ్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం ఆర్మూర్‌లో పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి, నిరసన తెలిపారు. నాయకులు ఠాకూర్, గంగన్న, రాజన్న, దుర్గాప్రసాద్, పద్మ, లక్ష్మి ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



బోధన్: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం పెంచిన నెలసరి వేతనం, బకాయి బిల్లులు చెల్లించాలని ఎండీఎం కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు పట్టణంలో చేపట్టిన సమ్మె ఆదివారం 12వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా వారు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికులు పుష్ప, ఉమా, లక్ష్మి, శ్యాంరావు, ఈశ్వరి, సుభద్ర, నాగరాజ్ పాల్గొన్నారు.

ఊరూరా ‘స్వచ్ఛతా హీ సేవా’



నగరంలోని మినీట్యాంక్‌బండ్‌పై మున్సిపల్ అధికారులు, ఉద్యోగుల శ్రమదానం



నగరంలోని రైల్వేస్టేషన్‌ప్రాంతంలో సఖి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు మండలాలు, ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రోడ్లు, పార్కులు, మురికి కాలువలు, తదితర ప్రాంతాలను శ్రమదానంతో శుభ్రం చేశారు. ర్యాలీలు తీసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. పరిసరాలనుశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



నగరంలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో..



నాగారంలో ఎన్‌వైకే ఆధ్వర్యంలో..



గిరిరాజ్ కళాశాలలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు



పాములబస్తీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



ఆకుల కొండూర్ గ్రామంలో..

సానిటేషన్‌లో ఇన్‌చార్జిల ఇష్టారాజ్యం

- కార్మికులు కమీషన్లు ఇస్తే విధులకు రాకున్నా వచ్చినట్లు హాజరు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్‌లోని సానిటేషన్ విభాగంలో పాలన గాడితప్పుతోంది. కొత్తగా వచ్చిన కమిషనర్ సానిటేషన్ చక్కదిద్దేందుకు కృషి చేసినా, ప్రస్తుతం ఎన్నికల ఓటర్ల జాబితాలో బి జీగా ఉంటున్నారు. దీంతో సానిటేషన్ విభాగంలోని ఆయా జోన్‌ల ఇన్‌చార్జి అధికారులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే కా ర్మికులు విధులకు రాకున్నా వచ్చిన్నట్లు హాజరు వేసి, వారి జీతాల్లో కమీషన్లు తీసుకుంటున్నారు. ముఖ్యంగా జోన్–3(పెద్దబజార్), జోన్–5(అర్సపల్లి)లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

ఆరు జోన్లలో ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ కార్పొరేషన్‌లో ఆరు జోన్ కార్యాలయాలున్నాయి. ఇందులో జోన్–1(నాందేవ్‌వాడ), జోన్–2(గోల్‌హనుమాన్), జోన్–3(పెద్దబజార్), జోన్–4ఏ(రాజీవ్‌గాంధీఆడిటోరియం), జోన్–4బీ(కంఠేశ్వర్), జోన్–5(అర్సపల్లి)కార్యాలయాలున్నాయి. ఒక్కో జోన్ పరిధిలో 200లకుపైగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. పలు జోన్‌లకు సంబంధించి ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారే శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో వారు కార్మికులు రాకున్నా వచ్చిన్నట్లు అటెండెన్సు వేసి, జీతాలు ఇస్తున్నారు. వీరికి బదులు బదిలీ వర్కర్లు పనులు చేస్తున్నారు. అనంతరం వారి జీతాల్లో కమీషన్లు తీసుకుంటున్నారు. ఒక్కో ఔట్‌సోర్సింగ్ కార్మికుడికి నెలకు రూ. 16వేల జీతం కాగా.. పీఎఫ్, ఈఎస్‌ఐ కటింట్ పోగా రూ. 14వేల వరకు వస్తుంది. ఇందులో నుంచి బదిలీ వర్కర్‌కు రూ. 8వేలు ఇవ్వగా, మిగత 6వేలల్లో సంబంధిత అధికారికి ప్రతినెల కమీషన్ అప్పగించడంతో అంతా మాములుగా తీసుకుంటున్నారు.పర్యవేక్షణ చేయాల్సిన అధికారులకు కమీషన్‌లో వాటా ఇవ్వడంతో మౌనం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బయోమెట్రిక్ లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పర్యవేక్షణ చేసి, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

“ మా దృష్టికి వస్తే తీసేస్తాం..

నగరంలోని ఏ జోన్‌లోనైన బదిలీ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వస్తే తొలగిస్తాం. గతంలో కొంతమంది ఉన్నట్లు తెలిస్తే తీసేశాం. బదిలీ వర్కర్లతో విధులు నిర్వహించకూడదు. ఏ జోన్‌లో అయినా ఉంటే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటాం.

–సాజిద్ అలీ, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో, నిజామాబాద్

బీజేపీ నాయకుల సంబురాలు





సిరికొండలో మోదీ, అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు.. జక్రాన్‌పల్లిలో..

సిరికొండ/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించడంతో బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం సిరికొండ, జక్రాన్‌పల్లిలో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ప్రధాని మోదీ, ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రూరల్ ఇన్‌చార్జీ దినేష్ కులాచారి, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, లింబాద్రి, రంజిత్‌రెడ్డి, బాబురావు, శ్రీనివాస్, గోపాల్, శ్రావణ్, సంజీవ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సాయికుమార్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌నాయక్, పోశన్న,రాజేందర్,మల్లిఖార్జున్,దత్తుగౌడ్ ఉన్నారు.

పీజీ కౌన్సెలింగ్ విధానాన్ని మార్చాలి



మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘు నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రస్తుతం కొనసాగిస్తున్న ఐ సెట్, లాసెట్, సీపీగెట్, పీజీఎల్‌సెట్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్ విధానాన్ని మార్చాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అమలుపరుస్తున్న ప్రవేశ విధానం ద్వారా తెలంగాణలోని ప్రభుత్వ యూనివర్సిటీలు, ప్రభుత్వ కాలేజీల్లో 30 శాతం సీట్లు మిగిలిపోతున్నాయన్నారు. దీంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ యూనివర్సిటీల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రస్తుతం ఉన్న కౌన్సెలింగ్ విధానాన్ని పునఃపరిశీలించి, ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి మిగిలిన సీట్లను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ఉన్నత విద్యామండలిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు శ్రీకాంత్, శివ కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ముందస్తు అరెస్టు



ఆర్మూర్/డొంకేశ్వర్/వర్ని/రుద్రూర్: ఆర్మూర్, బాల్కొండ, నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆదివారం స్థానిక పోలీసులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ముందస్తు అరెస్టు చేశారు. నిజామాబాద్‌లో సీఐటీయూ మహాసభ, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన దృశ్య ముందస్తుగా వారిని అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఆందోళనకారులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై వదిలివేశారు.

యాదవులు ఐక్యంగా ఉండాలి



మాక్లూర్‌లో మాట్లాడుతున్న యాదవ సంఘం ప్రతినిధులు

మాక్లూర్: యాదవులు ఐక్యంగా ఉండాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం యాదవుల ఆత్మీయ సమ్మేళన మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనాభాలో 18శాతం ఉన్న యాదవులు కలిసికట్టుగా ఉన్నప్పుడే ప్రభుత్వంలో చోటు దక్కించుకోవచ్చన్నారు. రాజకీయ లబ్ధికోసం కొందరు మనలో మనకే చిచ్చులు పెట్టి విభజించు, పాలించు అనే సూత్రం ఉపయోగిస్తారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బాబురావు, సభ్యులు గంగాధర్, రాజన్న, మహిపాల్, కృష్ణ, లింగం, రాజమల్లు, మహేందర్, నగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చలో భీమ్‌గల్‌ను విజయవంతం చేయండి



భీమ్‌గల్: పోడు భూమి పట్టాల సాధన కోసం ఈనెల 4న నిర్వహించే చలో భీమ్‌గల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి రాజేశ్వర్ కోరారు. ఈమేరకు ఆదివారం వారు రహత్‌నగర్, కారెపల్లి, దేవన్‌పల్లి, మెండోరా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అందరికి పోడు భూములకు పట్టాలు ఇవ్వని పక్షంలో వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నాయకులు నరేందర్, అరవింద్, మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



వేల్పూర్: మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి బాల్కొండ నియోజకవర్గ ముస్లిం మహిళలకు మంజూరైన 300 కుట్టు మిషన్లను రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ఆదివారం వేల్పూర్ మండలం లక్కోర వద్ద పంపిణీ చేశారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఊర పండుగ



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లిలో ఆదివారం గ్రామస్తులు ఊరపండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ కులాచారి సతీష్, గ్రామపెద్దలు, కుల సంఘాల పెద్దలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి, మొక్కులు సమర్పించుకున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఆర్మూర్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పలువురు ముస్లిం యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి వినయ్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,750	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,083	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	25	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	స్కంద (తెలుగు)- 10.10, 1.10, 7.15, 10.15 ; జవాన్ (తెలుగు) - 4.15
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 10.30
	చంద్రముఖి-2 (తెలుగు) - 1.20
	ఫుక్రే-3 (హిందీ) - 4.30
	పెదకాపు-1 - 7.20,10.20
స్క్రీన్-3	చంద్రముఖి-2 (తెలుగు) - 10.40, 4.40, 7.40, 10.45 ; జవాన్(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	చంద్రముఖి-2 (తెలుగు) - 11.40, 6.25 ; జవాన్(హిందీ)- 3.00 9.45
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 12.30, 7.10
	స్కంద (తెలుగు) - 3.40, 10.20
స్క్రీన్-3	ది వాక్సిన్ వార్ (హిందీ) - 12.05, 6.40, 10.05 ; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి (తెలుగు) - 3.30
స్క్రీన్-4	ఫుక్రే - 3 (హిందీ) - 12.15, 3.30, 6.45
దేవి	పెదకాపు-1 (తెలుగు)
నటరాజ్	ఫుక్రే - 3 (హిందీ)
లలితామహల్	చంద్రముఖి-2 (తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు 14వేల దరఖాస్తులు

బోధన్: బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు నియోజకవర్గ పరిధిలోని యువత నుంచి 14వేల దరఖాస్తులు వచ్చాయని బీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారంతో ముగిసిందన్నారు. సూర్య వెంకటేష్, ప్రవీణ్ జాదవ్, నరేష్, మహ్మద్, శివ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

హైదరాబాద్ తరలిన ఆర్యవైశ్యులు



సిరికొండ: మండలానికి చెందిన ఆర్యవైశ్యులు ఆదివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య గర్జన సభకు వెళ్లినట్లు వారు తెలిపారు. సంఘ ప్రతినిధులు రాజశేఖర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, మారుతి, అజయ్, ప్రకాష్, గంగప్రసాద్, శ్రీనివాస్, ప్రణీత్ ఉన్నారు.

ఇందల్వాయి మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇందల్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో నేడు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెలివెరి దాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

బాధితుడికి చేయూత

ఇందల్వాయి: మండలంలోని మేఘ్యానాయక్ తండాకు చెందిన ఆర్మీ జవాన్ మోతీలాల్ రెండేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈక్రమంలో ఆదివారం బాధితుడికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ.5లక్షల చెక్కును అందజేశారు.

విశ్వబ్రాహ్మణ సంఘానికి విరాళం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి ఆదివారం గౌరవ అధ్యక్షుడు సుంకం రాజేశ్వర్ చారి (రిటైర్డ్ ఎండీవో) రూ. 50వేలు విరాళంగా ఇచ్చారు. ఈసందర్భంగా ఆయనను సంఘ సభ్యులు సన్మానించారు. అలాగే రుద్రాక్ష సుదీర్‌చారి రూ.5వేల విరాళం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మోహన్‌చారి, ప్రధాన కార్యదర్శి అశోక్ చారి, క్యాషియర్ నాగరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్ చారి, లక్ష్మణ్ చారి, మురళి, సుధాకర్ చారి, హరిప్రసాద్ చారి, అశోక్, రాజేశ్వర్, నర్సయ్య, రంగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఒకే పనికి రెండు శిలాఫలకాలా?



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కమ్మర్‌పల్లి: ఒకే పనికి రెండు శిలఫలకాలా అని హాసకొత్తూర్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. గ్రామంలో 2014లో, ఇటీవల గిడ్డంగి నిర్మాణానికి వేసిన శిలఫలకాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. 2014లో రూ. 5 లక్షలతో గిడ్డంగి నిర్మాణానికి అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, అట్టి నిర్మాణం పిల్లర్లకే పరిమితమైందన్నారు. ప్రస్తుతం అదే గిడ్డంగి నిర్మాణం కోసం ఐదు రోజుల క్రితం రూ. 6లక్షలతో గిడ్డంగి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మోసగించారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో మోసగించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి మంత్రి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవు పలికారు. నాయకులు రవి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్,లింగారెడ్డి, గంగాధర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.